## డిసెంబర్ 19 నుంచి 29 వరకు 'హైదరాబాద్ బుక్ ఫెయిర్'

**హైదరాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:** హైదరాబాద్లో 37వ పుస్తక ప్రదర్శన తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 19 నుంచి 29 వరకు నిర్వహిం చనున్నట్టు పుస్తక ప్రదర్శన సొసైటీ ప్రకటించింది. ఈ మేరకు సోమాజి గూడలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన కార్యక్రమంలో బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకూబ్ మాట్లాడుతూ.. ఈసారి నిర్వహించే బుక్ ఫెయి ర్కు ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ రమామెల్కోటే గౌరవ సలహాదారులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులతో పాటు కమిటీ సభ్యులు పుస్తక ప్రద ర్శనకు సంబంధించిన లోగోని ఆవిష్కరించారు. మొత్తంగా 300 స్టాళ్లను ఏర్పాటు చేస్తామని.. ఇందుకోసం త్వరలోనే లాటరీ నిర్వ హించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సందర్శకులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ బుక్ ఫెయిర్కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ.. సందర్శకుల కోసం టికెట్లతో పాటు పుస్తకాల కోసం సంచిని ఇస్తామని తెలిపారు. రచయితలు, పబ్లిషర్లు తమ స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు తమ ఐడీ కార్డులతో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్ఫెయిర్ సెక్రటరీ వాసు, కోశాధికారి నారాయణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు కె.బాల్ రెడ్డి, శోభన్బాబు, జాయింట్ సెక్రటరీలు కె. సురేశ్, ఎం. సూరిబాబు, ఈసీ సభ్యులు జనార్దన్ గుప్తా, విజయారావు మధుకర్, కోటేశ్వరరావు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, సాంబశివరావు, స్వరాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటికి కెఆర్ఎంబి కేసు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** అంతరాష్ట్ర ట్రిబ్యునల్ అవార్డు ఒప్పొందాలకు అనుగుణంగా కెఆర్ఎంబి పనివిధానం ఉండాలని తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్పిటిషన్పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ గవాయి దానిని నవంబర్ 6కు వాయిదా వేశారు. రెండు రాష్ట్రాల మధ్య నీటిపంపకాలకు సంబందించిన ఏలాంటి ఒప్పందంలేదని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.ప్రాజెక్టుల వారిగా నీటి పంపకాలు కెడబ్ల్యుటి -2 చేయాల్సి ఉందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం కెడబ్ల్యుటి -1 అవార్డుకు భిన్నంగా నీటిని వాడుకోంటుందని ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం కోర్టుకుతెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం కెఆర్ఎంబి శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకొన్నాయని తెలిపారు.

# ఇక ఆహార నాణ్యతపై నిరంతర నిఘా

### హోటళ్ల సంఖ్య ఆధారంగా తనిఖీ అధికారుల నియామకం

### త్వరలో మొబైల్ ఫుడ్టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు

### హోటళ్లలో ఆహార నాణ్యతపై వైద్య, ఆరోగ్య శాఖ ఆరా

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై నిరంతరం నిఘాపై ప్రభుత్వం దృష్టి సారించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్రంలో హోటళ్ల సంఖ్య ఆధారంగా ఆహార తనిఖీ అధికారులను నియమించాలని నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని హోటళ్లు ఉన్నాయన్న దానిపై వైద్య, ఆరోగ్య శాఖ ఆరా తీస్తోంది. లెక్క తేలిన తరువాత ఆహార తనిఖీ అధికారులను ఎలా నియమిం చాలన్న అంశంపై నిర్ణయానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రానున్నారు. దీనిపై ఒక కమిటీ వేసే ఆలోచనలో సైతం ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో మోమోస్ తిని పలువురు అస్వస్థతకు గురయ్యారు. దీంతో మయోనైజ్ ఫుడ్పై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై నిరంతరం పరీక్షలు నిర్వహించడానికి మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం ఈ ఏడాది జూన్ చివరికి హైదరాబాద్లో చిన్నా పెద్దా అన్నీ కలిపి 74,807 రెస్టారెంట్లు ఉన్నాయి. వీటిలో చాలా వరకు హోటళ్లు, రెస్టారెంట్లు ప్రభుత్వం నిర్దేశించిన ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. వీటిలో ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది.

ఇంత భారీ స్థాయిలో ఫుడ్ బిజినెస్ జరుగుతున్నప్పటికీ రాష్ట్ర అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడంలో వెనుకబడింది. దీనికి కారణం రాష్ట్రంలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతా తనిఖీలు చేపట్టడానికి సరిపోను సంఖ్యలో ఫుడ్ సేఫ్టీ అధికారులు లేకపోవడమే. మరోవైపు, అందుబాటులో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు సైతం నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తుండటంతో ఆయా హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు వినియోగదారులకు ఆహార నాణ్యత అందించే అంశంపై దృష్టి సారించడం లేదు. ఒక్క హైదరాబాద్లోనే 74 వేల రెస్టారెంట్లు ఉండగా, కేవలం 23 మంది మాత్రమే ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఉండటం గమనార్హం. అంటే 3,552 రెస్టారెంట్లకు ఒక ఆహార తనిఖీ అధికారి ఉన్నట్లు లెక్క. దీన్ని బట్టి రాష్ట్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ల కొరత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కో అధికారి రోజుకు పది చొప్పున హోటళ్లను తనిఖీ చేసినా కూడా ఒక యేడాదిలో అన్ని హోటళ్లను తనిఖీ చేయడం సాధ్యం కాదు.

ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని అనేక హోటళ్లలో టాస్క్ఫోర్స్ విభాగం తనిఖీలు నిర్వహించగా, దాదాపు అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు ఆహార నాణ్యతను ఏమాత్రం పట్టించుకోవడం లేదని తేలింది. ఈ నేపథ్యంలో సంవత్సరానికి సుమారు 24 వేల శాంపిల్స్ టెస్ట్ చేసేలా ల్యాబులను బలోపేతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది.

## సాఫీగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియకు సర్కార్ చర్యలు

### ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారిగా ఐఎఎస్ నియామకం

### క్షేత్రస్థాయిలో కేంద్రాలను సందర్శించాలి: సిఎం రేవంత్రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సోమ వారంనాడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగు తున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.

**ప్రత్యేకాధికారులు వీరే**

1.ఆదిలాబాద్,నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్య, 2.కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, 3.నల్గొండ,యాదాద్రి భువనగిరి,సూర్యాపేటకు అనితా రామచంద్రన్4. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా.ఏ.శరత్ 5.రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు డి.దివ్య, 6. మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్కర్నూల్ జిల్లాలకు రవి, 7.వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాల పల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి 8. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, 9. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ నియమితులయ్యారు.

## సైబర్ బాధితుడికి కోటీ ఐదు లక్షల నగదు అందజేత

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతున్న బాధితులకు సైబర్ క్రైం పోలీసులు అండగా వుంటూ వారికి వీలైనంత ఎక్కువ మొత్తం అందేలా చేయడంలో వరుసగా సఫలమవుతున్న ఘటనలు పోలీసు శాఖ ప్రతిష్టను పెంచుతోంది. ఇప్పటి వరకు అనేక ఘటనల్లో కోట్లాది రూపాయలను సైబర్ బాధితులకు పోలీసులు అందజేయగా తాజాగా హైదరాబాద్కు చెందిన ఓ బాధితుడికి కోటీ ఐదు లక్షల రూపాయలను ఇదే విధంగా అందించారు. ఇటీవల సైబర్ నేర గాళ్ల బారిన పడి ట్రేడింగ్ బిజినెస్ పేరిట కోటీ 22 లక్షల 26 వ0ల 205 రూపాయలు పోగొట్టుకున్న 52 ఏళ్ల బాధితుడు వెంటనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సైబర్ క్రైం డిసిపి కవిత తన బృందంతో రంగంలో దిగి సైబర్ నేరగాళ్లు బాధితుడి నుంచి కాజేసిన నగదును ఏ ఏ బ్యాంకు ఖాతాలకు మళ్లించారనే దానిపై నిఘా వుంచి అందులో కోటీ ఐదు లక్షల రూపాయలను జప్తు చేసేలా చూశారు. ఈ విషయంలో పోలీసులు బ్యాంకుల అధికారుల సహాయం తీసుకున్నారు. కాగా ఈ ఘటనపై సిటీ కొత్వాల్ ఆనంద్ స్పందిస్తూ బాధితుడికి ఇంత పెద్ద మొత్తంలో నగదు అందజేయడం సంతోషకరమని తెలిపారు. సైబర్ నేరగాళ్ల విషయంలో అందరు అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, ఆయన కోరారు. సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు 1930 నంబర్కు ఫోన్ చేయాలని ఆనంద్ కోరారు.

# పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే చంద్రబాబు ఏం చేస్తున్నారు?

### టిడిపి సర్కార్ తప్పులను వైసిపి ప్రభుత్వం సరిదిద్దింది

### మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 4,ప్రభాతవార్త:** పోలవంర ప్రాజెక్ట్పై సిఎం చంద్రబాబు ఏదేదో మాట్లాడుతున్నారని.. ప్రాజెక్ట్ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని వైసిపి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'పోలవరం ఎత్తు తగ్గిస్తుంటే చంద్రబాబు ఏం చేస్తున్నారు?. 2005లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారు. వైఎస్సార్ హ యాంలో ప్రాజెక్టుకు అనుమతులు తీసుకున్నారు. ఏపీ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కేంద్రం పోలవరం బాధ్యతలు తీసుకుంది. ఇది పూర్తైతే గ్రావిటీ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు వస్తుంది. పోలవరం ఆపేసి చంద్రబాబు పట్టిసీమ ఎందుకు కట్టారు?...ఆనాడు కేంద్రంతో టీడీపీ చేసుకున్న ఒప్పందంతో ఎన్నో ఇబ్బందులున్నాయి. 2013 భూసేకరణ చట్టాన్ని చంద్రబాబు పట్టించుకోలేదు. మా ప్రభుత్వ హయాంలో పోలవరం ముఖ్యమైన పనులు పూర్తిచేశాం. కోవిడ్ కాలంలోనూ వాటిని కొనసాగించాం. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారు. పోలవరం ఎత్తు తగ్గింపు మా హయాంలోనే జరిగిందని టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రాయానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు సర్కార్ చేసిన తప్పిదాలును వైఎస్సార్సీపీ ప్రభుత్వం సరిదిద్దింది. కోవిడ్ సంక్షోభం లేకుంటే మిగిలిన పనులు పూర్తి చేసేవాళ్లం. స్పిల్ వే కట్టిన తర్వాత అప్పర్ కాఫర్, లోయర్ కాఫర్ డ్యాం కట్టాలి. ఇవన్నీ పూర్తి చేసిన తర్వాతే డయాఫ్రంవాల్ కట్టాలి. ప్రతీ సోమవారం పోలవరం అని చంద్రబాబు భ్రష్టు పట్టించారు' అని అన్నారు.

**హోంమంత్రి అనితపై పవన్ చేసిన వ్యాఖ్యలకు బుగ్గన రియాక్షన్**

'డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎవరిని ప్రశ్నిస్తున్నారు?. పవన్ కూడా ప్రభుత్వంలోనే ఉన్నారు కదా?. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలైనా ఇంకా ప్రశ్నించడమేనా? మీరు ఉపముఖ్య మంత్రి కూడా. మీరు కూటమికి కారణం కూడా. మిమ్మల్ని మీరు తక్కువ చేసుకున్నారు. ఈరోజు మళ్లీ హోమ్ మినిస్టర్ను ప్రశ్నిస్తున్నారు. మరి మీరు ఎవరిని ప్రశ్నిస్తున్నట్లు మిమ్మల్ని మీరే ప్రశ్నిచుకుంటున్నారా?. మీ ప్రభుత్వం వచ్చాక క్రైం జరుగుతున్నా.. మీరు ఎవరిని ప్రశ్నిస్తున్నారో అర్థం కావట్లేదు. మీరు అధికారంలో ఉండికూడా ప్రశ్నిచడం ఏమిటి?. సమాధానం చెప్పాల్సిన మీరు హోమ్ మినిస్టర్ను ప్రశ్నిస్తున్నారు. పవన్ కళ్యాణ్కు పాలనాపైన ఓరియెంటేషన్ అవసరం ఉంది.' అని బుగ్గన పేర్కొన్నారు.

## ఐపిఎల్ తరహాలో ఎపిఎల్ నిర్వహిస్తాం: ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలోనే మూలపాడు క్రికెట్ స్టేడియంలోని రెండో గ్రౌండ్ అందుబాటులోకి వస్తుందని విజ యవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలి పారు. ఇక్కడి మైదానాన్ని సందర్శిం చిన అనంతరనం ఆయనా మాట్లా డారు. మూలపాడులో సెంటర్ ఫర్ ఎక్స్లెన్స్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 175 నియోజ కవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏసీఏ తరపున మూలపాడులో ఏడాదిలోపు క్రికెట్ అకాడమీ వస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలోని క్రికెట్ క్రీడా కారుల వెలికితీతకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మూలపాడుకు అన్నీ అనుకూలిస్తే గోల్ఫ్ కోర్స్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## కీసరగుట్టను సందర్శించిన మంత్రి కొండా సురేఖ



కీసరగుట్ట ఆలయంలో పూజలు చేసి దీపాలు వెలిగిస్తున్న మంత్రి కొండా సురేఖ, పాల్గొన్న రాష్ట్ర దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్ తదితరులు

### కార్తీకమాస దీపోత్సవంలో దీపాలు వెలిగించిన వైనం

### పాల్గొన్న దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్

**కీసర, నవంబరు 4, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీభవాని రామ లింగేశ్వర స్వామిని కార్తీక మాసం తొలి సోమవారం పురస్క రించుకుని రాష్ట్ర దేవా దాయశాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి ఆలయంలో పూజలు చేసి ధ్వజసంభంపై దీపాలు వెలిగించారు. ఆ తరువాత కార్తీకమాస దీపాలను మంత్రి నీటిలో వదిలారు. సోమవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కీసరగుట్ట శ్రీభవాని రామ లింగేశ్వరస్వామి ఆల యంలో కార్తీకమాసం సందర్భంగ ఆమె విచ్చేసి పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఆమెతో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్ పాల్గొని దీపాలు వెలిగించారు. కీసరగుట్టలో కార్తీకమాసంను పురస్కరించుకుని సామూహిక దీపోత్సవ కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మాదవానందసరస్వతి స్వామి దగ్గరుండి మంత్రి కొండా సురేఖతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రితో పాటు శైలజారామయ్యర్ కూడ పూజలు చేసి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, కీసర ఆర్డీఓ సైదులు, తహసీల్దార్, ఆలయ చైర్మన్ నాగలింగం, ఆలయ ఈఓ సుదాకర్రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ల అరెస్టు దుర్మార్గ చర్య

### మాజీ మంత్రి హరీశ్రావు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 4, ప్రభాతవార్త:** దొంగలను, టెర్రరిస్టులను అరెస్టు చేసినట్లు మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం సరైంది కాదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్రావు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ సర్పంచ్లు చేపట్టిన ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా హైదరాబాద్కు తరలి వెళ్తుండగా మాజీ సర్పంచ్లను ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. మరి కొంత మందిని అరెస్టు చేసి తిరుమలగిరి పోలీస్ స్టేషన్కు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్రావ్ తిరుమలగిరి పోలీసస్ స్టేషన్కు వెళ్లి వారికి అండగా నిలబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్లకు చెల్లించాలి స్న పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచ్లు ఎంతో కృషి చేశారన్నారు. గ్రామ సర్పంచ్ల మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. అప్పులు చేసి భార్య పిల్లల మీద బంగారం అమ్మి అభివృద్ధి పనులు చేపడితే బిల్లులు చెల్లించక పోవడం హేయమైన చర్య అన్నారు. ప్రధాని అవార్డులు, పంచాయితీ అవార్డులు సాధించింది అంటే సర్పంచ్ల పాత్ర కీలకమన్నారు. మంచి పనులు చేసిన సర్పంచ్లకు సిఎం రేవంత్ రెడ్డి వారికి శిక్ష వేయడం సరైంది కాదన్నారు. పేద సర్పంచ్ల పనులు చేసిన పాపానికి వారు శిక్ష అనుభవించాలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ స్పీకర్ మధుసూదన చారి, ఎసీ స్,ఎస్టీ కమిషన్ తొలి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యులు లోకనాథం, ప్యారసాని శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(ఒక భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ మార్కెటింగ్ కార్యాలయం-హైదరాబాద్. - # 3-6-666, బర్వాలె ఛాంబర్స్, స్ట్రీట్ నం.10, హిమాయత్నగర్, హైదరాబాద్ - 500029 (TS)
ఫోన్ నం.:- 040-29701389

**టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన**

రిఫరెన్స్ నం.: NFL/ZO/HYD/HR/C/720/2024 తేది: 05.11.2024

కరీంనగర్, తెలంగాణలో మార్కెటింగ్ ఏరియా కార్యాలయం కొరకు దీర్ఘకాల గడువు లీజ్ ప్రాతిపదికన వర్తక సంబంధితానికి విశాల స్థలం/భవన ప్రాంగణం అద్దెకు తీసుకొనుట. (ఇ-టెండర్)

M/s. నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) భారత ప్రభుత్వరంగ సంస్థ కరీంనగర్లో దాని మార్కెటింగ్ ఏరియా కార్యాలయానికి 1000 నుంచి 1200 చ.అ' కార్పెట్ ఏరియా కలిగివున్న, తగిన కార్యాలయ ప్రాంగణాన్ని 03 సంవత్సరాలకు లీజ్ ప్రాతిపదికన అద్దెకు తీసుకొనుటకు ఉద్దేశించింది.

టెండర్ డాక్యుమెంట్ను వెబ్సైట్ & www.nationalfertilizers.com నుండి చూడటం మరియు డౌన్లోడ్ చేసుకోనవచ్చును. టెండర్ దాఖలుకు చివరి తేదీ: 14.11.2024 సా.17.00గం. వరకు. టెండర్కు సవరణ/దిద్దు ఏవైనా వుంటే NFL వెబ్సైట్పై మాత్రమే ఉంచబడతాయి.

జోనల్ మేనేజర్ (హైదరాబాద్).


## సంక్షేమ హాస్టళ్లలో వస్తువుల కొనుగోలుపై విచారణ

### గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** హాస్టళ్లలో గతంలో కొనుగోలు చేసిన నాసి రకం వస్తువులపై విచారణ జరిపిస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క స్పష్టం చేశారు. గిరిజన విద్య, సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఆ గిరిజనుల్లో నిరక్షరాస్యతలను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గిరిజన సంక్షేమంపై హైదరాబాద్ సోమవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులా విద్యార్థుల కోసం హెల్త్ మానిటరింగ్ యాప్ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడం వల్ల రాష్ట్రంలోని 2.37 లక్షల మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు లబ్ది చేకూరుతోందన్నారు.

దాదాపు 16 ఏళ్ల పాటు అరకొరగా ఉన్న వీటితో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు ఈ ఛార్జీలను పెంచిందన్నారు. సీఎం రేవంతరెడ్డి ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న టీచర్లకు పదోన్నతులు కల్పించి, బదిలీల ప్రక్రియ పూర్తి చేశారన్నారు.

దీంతో 5 వేల మంది ఆశ్రమ పాఠశాల టీచర్లకు ప్రయోజనం కలిగిందని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు, టీచర్ల వారధులన్నారు. ఐటీడీఏల పనితీరును మెరుగుపరచాలని తెలి పారు. గిరిజనుల సంక్షేమం కోసం 17 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు.

## ఎపిలో త్వరలో స్మార్ట్ పోలీసింగ్

### ప్రతి జిల్లాలో సైబర్పోలీసు స్టేషన్లు: హోంమంత్రి అనిత



**తిరుపతి,నవంబరు 4ప్రభాత వార్తప్రతినిధి:** అధునా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖలో అందుబాటులోకి తీసుకువచ్చి, ఇనుమడింపజేసి స్మార్ట్పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తామని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆడపిల్లల కేసుల విషయంలో చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరైనా తప్పుచేయాలంటే భయ పడేలా పోలీసులు పనితీరు ఉండాలన్నారు. ఇప్పటికే ఉన్న పనితీరులో మార్పుకనబడాలని, నేరస్థులపట్ల మరింత కఠినంగా వ్యవహరిం చాలని ఆదేశించారు. సోషల్మీడియాపై నిఘా ఉంచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తిరుపతిజిల్లాలో ఇటీవల జరిగిన చిన్నారి హత్యాచారం, హత్యఘటనపై ఆమె స్వ యంగా వచ్చి బాధిత కుటుంబానికి ఓదార్పుని చ్చారు. అనంతరం ఐజి శ్రీకాంత్,డిఐజి షిమోషి బాజ్పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు, చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంఠ చం దోలు.అదనపు ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు.నేరస్తు లకుపోలీసులు సింహస్వప్నంలా మారాలన్నారు.

## హెల్మెట్ల వాడకం, రాంగ్సైడ్ డ్రైవింగ్పై నేటి నుంచి స్పెషల్ డ్రైవ్

### హెల్మెట్లు ధరించని వారికి రూ.2000 వేల జరిమానా, మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో మంగళవారం నుంచి హెల్మెట్ల వాడకం, రాంగ్సైడ్ డ్రైవింగ్పై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహి ంచనున్నారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల ఒకటి, రెండు, మూడవ తేదీల్లో గోషామహల్, తార్నాక, ఎన్టీఆర్ మా ర్గ్లలో హెల్మెట్లు ధరించని ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణించారని విశ్వప్రసాద్ తెలిపారు.

ఈ తరహా ఘటనలు సమాజానికి మంచిది కాదని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 215 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోతే ఇందులో వంద మంది మోటార్ సైకిలిస్టులు వున్నారని ఆయన తెలిపారు. ఇందులో హెల్మెట్లు వాడనందు వల్ల ప్రమాదాలకు గురై చనిపోయిన వారు చాలా మంది వున్నారని ఆయన తెలిపారు. హెల్మెట్లు ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల నుంచి 70 శాతం రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న ద్విచక్ర వాహనదారుల్లో 40 శాతం హెల్మెట్లు ధరించక పోవడం వల్లే మృ త్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారుల్లో చైతన్యం తెచ్చేందుకు, వారిలో మార్పు వచ్చేలా చేసేందుకు మంగళవారం నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. హెల్మెట్లు ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి రెండు వేల రూపాయల జరిమానాతో పాటు మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ను సస్పెండ్ చేసేలా చూస్తామని విశ్వప్రసాద్ తెలిపారు. దీంతో పాటు రాంగ్ సైడ్ డ్రైవింగ్పైనా దాడులు వుంటాయని, వీరికి కూడా జ రిమానాలు విధిస్తామని ఆయన తెలిపారు.


**CSB Bank**

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 11th November 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of deceased borrower, all conditions will be applicable to legal heirs."

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 1.11.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | ASWARAOPETA | | | | |
| 1 | GIGA VENKANNA BABU | 4826005 | 2 | 190301.53 | 36.2 |
| 2 | MARNI DIVYA | 7659765 | 2 | 384977.42 | 75.2 |
| 3 | MUNUKOTI SRINIVASA RAO | 4845826 | 1 | 83690.7 | 19.5 |
| 4 | PAGI NAVEEN | 7684105 | 3 | 67468.61 | 15.2 |
| 5 | PASUPULETI SUJATHA | 7837612 | 3 | 930256.67 | 170.1 |
| 6 | SAKAMUDI SAIBABU | 7732036 | 2 | 358054.56 | 80.5 |
| 7 | SHAIK IBRAHEEM | 7623110 | 2 | 83244.42 | 15.3 |
| 8 | SHAIK NIROSHA | 4797677 | 2 | 246802.77 | 46.6 |
| 9 | THANDRA SATHWIK | 4729487 | 4 | 302001.04 | 71.3 |
| 10 | VANARASI SATISH | 7687091 | 4 | 337176.19 | 67.5 |
| | LAXMIDEVIPALLI | | | | |
| 11 | DAMERA VIJAYA | 4834202 | 2 | 192450.59 | 36.1 |
| 12 | GANGADEVULA AJAY KUMAR | 4750394 | 2 | 59326.41 | 10.95 |
| 13 | JATOTHU NARESH | 4842368 | 1 | 71962.28 | 13.68 |
| 14 | KATUMALA VIJAY BABU | 7909653 | 2 | 862073.87 | 167.5 |
| 15 | LAKAVATH BALAJI | 4683547 | 1 | 142288.4 | 27.5 |
| 16 | MALOTH RAMESH | 4829884 | 2 | 224453.93 | 43.2 |
| 17 | PONNEKANTI SANJEEVA RAJU | 4719920 | 1 | 112078.5 | 21.8 |
| 18 | YANDAPALLI RAVI | 4774894 | 2 | 48086.43 | 9.1 |
| | MANUGURU | | | | |
| 19 | CHENAGONI VAMSI KRISHNA | 4764037 | 1 | 276490.37 | 52.5 |
| 20 | CHENNOJU DILEEP | 4846848 | 1 | 193195.97 | 36.8 |
| 21 | MATTAPARTHI KUMARI | 4842718 | 1 | 211316.26 | 40.5 |
| | CHANDRUGONDA | | | | |
| 22 | BANOTHU RAMA | 4835901 | 1 | 36738.28 | 7 |
| 23 | JARUPULA RAJKUMAR NAIK | 4729946 | 2 | 261755.96 | 49.7 |
| 24 | MOHMMED SAMI HUSSAIN | 4844782 | 2 | 42845.16 | 8.3 |
| 25 | SHAIK FAYAZ | 7779078 | 3 | 184796.99 | 33.95 |
| | TEKULAPALLI | | | | |
| 26 | BANOTH SINDHUJA | 4841876 | 1 | 35528.75 | 6.82 |
| 27 | GUGULOTHU SWARUPA | 4839205 | 3 | 247194.92 | 48.99 |
| 28 | MALOTH NARESH | 4709992 | 1 | 51576.15 | 10.28 |
| | MULAKALAPALLI | | | | |
| 29 | NAGARAJU MIDIYAM | 4825159 | 1 | 51436.62 | 9.9 |
| 30 | SHAIK RAJIYA BEGAM | 4764221 | 1 | 37788.66 | 7.2 |
| 31 | YALAMANDALA SATTIBABU | 4836862 | 2 | 46176.52 | 9.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

KHAMMAM | 05 NOVEMBER 2024




## శాసనసభ పనితీరుపై సిడ్నీలో సిపిఎ ప్రతినిధుల మధ్య చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరుగుతున్న 67వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సదస్సుకు తెలంగాణ లెజిస్లేచర్ బృందం హాజరైంది. కాన్ఫరెన్స్ జరిగే ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఐసిసి), సిడ్నీకి చేరుకుని తెలంగాణ లేజిస్లేచర్ బృందం రిజిస్ట్రేషన్ చేసుకుంది.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు సోమవారం రిజిస్ట్రేషన్ ప్రాసెస్ పూర్తి చేశారు.కాన్ఫరెన్స్‌కు సంబంధించిన మెటిరియల్‌ను, సమాచారాన్ని సిపిఏ ప్రతినిధులు తెలంగాణ బృందానికి అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ, శాసనమండలి పనితీరు, నిర్వాహణలపై తెలంగాణ బృందం సిపిఏ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. నవంబర్ 5,6,7 తేదీలలో 67వ సిపిఏ కాన్ఫరెన్స్ ప్రధాన వేదిక అయిన ఐసిసి సిడ్నీలో జరుగుతుంది.

## స్పీడందుకున్న పత్తి కొనుగోళ్లు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు స్పీడందుకున్నాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. సోమవారం ఒక్క రోజునే రాష్ట్రంలోని 1,474 మంది రైతుల నుండి 3,400 టన్నుల మేర పత్తి కొనుగోలు జరిగిందన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఈ నెల 2వ తేదీన తాను నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం దానికి స్పందించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోళ్లను వేగవంతం చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 105 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ సమీక్షా సమావేశానికి ముందు కేవలం 1,472 మంది రైతుల నుండి 2,724 టన్నుల పత్తిని మాత్రమే సేకరించిందని వెల్లడించారు. రైతులందరూ పత్తిని ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరలకు అమ్ముకోవద్దని సూచించారు. మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన వాట్సాప్ యాపన ద్వారా కొనుగోలు కేంద్రాల వద్దనే గరిష్ట మద్దతు ధరకు పత్తిని అమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సింగరేణిలో తగ్గిన బొగ్గు ఉత్పత్తి

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ముప్పు ఏర్పడుతోంది. సంస్థలో క్రమేపీ బొగ్గు దిగుబడి తగ్గుముఖం పట్టడం పట్ల అధికారవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏడు నెలల కాలానికి గాను బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 375 లక్షల టన్నులు కాగా, ఇందులో 36.80 లక్షల టన్నులు తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రోజుకు 2.40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగేనే తప్ప ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు బొగ్గు సరఫరా చేసే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి పడిపోవడంపై గనుల వారీగా సింగరేణి సంస్థ యాజమాన్యం ఇటీవల అధ్యయనం చేయించింది. ప్రధానంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో తగ్గుదల చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా బొగ్గు తీతలో అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో బొగ్గు ఉత్పత్తి 28 లక్షల టన్నులకు తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నుండి సెప్టెంబరు నెల వరకూ ఆరేళ్ల కాలంలో నిర్ధారించిన లక్ష్యాల్లో 75 శాతం మాత్రమే అధిక మించింది. ఈ ఆరు నెలలకు గాను 3.15 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, 2,84 కోట్ల టన్నులు మాత్రమే వెలికితీత జరిగింది. గత ఏడాది కంటే బొగ్గు ఉత్పత్తి తగ్గడం విశేషం. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి 3.16 కోట్ల టన్నుల బొగ్గు వెలికితీను లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో 90 శాతం మేర 3.13 కోట్ల టన్నులు ఉత్పత్తి జరిగింది. ఈ సారి అంతకంటే 15 శాతం మేర ఉత్పత్తి తగ్గుదల నమోదైంది.

# ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపుపై దృష్టి సారించండి

### జాయింట్ వెంచర్స్‌లో వివాదాల పరిష్కారానికి ఉన్నతాధికార కమిటీ

### నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం భేటీలో డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** ప్రజలపై భారాలు పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ప్రధానంగా విలువైన ఆస్తులు ఉన్న జాయింట్ వెంచర్ల వివాదాల పరిష్కారం విషయంపై ఎదురయ్యే కోర్టు కేసుల పరిష్కారానికి నలుగురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఆదాయం సమకూర్చాలన్నారు. ఆదాయ సమీకరణ, ప్రత్యమ్నాయ మార్గాలపై సచివాలయంలో సోమవారం విక్రమార్క అధ్యక్షతన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో కూడిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయింది. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి, ప్రైవేటు వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారు. ఈ కమిటీలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో మున్సిపల్, గృహ నిర్మాణం, న్యాయ శాఖల అధికారులు ఉండాలన్నారు. ఈ కమిటి సమావేశమై వారంలోగా జాయింట్ వెంచర్ల కోర్టు తదితర సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. అలాగే కాలుష్య సమస్య ఉన్న పరిశ్రమల నిర్వహకులు ఔటర్ రింగ్ రోడ్డు బయట ఏర్పాటు చేసుకు నేందుకు అవకాశం ఇవ్వాలని చేసుకున్న విజ్ఞప్తులపై మంత్రి వర్గ ఉప సంఘం స్పందిస్తూ అటువంటి అవకాశం వారికి కల్పించి పరిశ్రమలు ముందుకు వెళ్లేలా సహకరించాలని సూచించింది. పరిశ్రమలకు ప్రోత్సాహిస్తూనే హైదరాబాద్‌లో జీరో కాలుష్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖను ఆదేశం చింది.

అలాగే మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో జరుగుతున్న ప్లాట్ల వేలం ప్రకియకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంది. ముందుగా కొంత భాగాన్ని వేలం వేసి ఖజానాకు ఆదాయం సమకూరేలా చూడాలని తెలిపింది. అంతేకాకుండా రాజీవ్ స్వగృహకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల స్థితిగతులపై సమీక్షించింది. అదేవిధంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండిస్ట్రియల్ పార్కులను నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులకు వివరించారు. మరో వారంలో జరిగే సమావేశానికి అధికారులు యాక్షన్ టేకెన్ రిపోర్టుతో సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్,రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, హౌసింగ్ సెక్రటరీ బుద్ధ ప్రకాశ్,పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

### 4దశల్లో రూ. 5 లక్షలు లబ్ధిదారులకు అందజేత



**ఖమ్మం బ్యూరో, నవంబరు 4, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్‌డిఆర్‌ఎస్ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన సిసి కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గడిచిన 10సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహ జనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11నెలలు కావస్తుందన్నారు. గతం లో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19లక్షల 56వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు లెంటల్ లెవెల్‌లో లక్షా 25వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75వేలు, గృహ ప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్దిదారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తికాని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు వంటి మౌళిక వసతులు కల్పించి లబ్దిదారులకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ కృష్ణలాల్, డిఇ మాధవిదేవి, ఏఈ కుమారస్వామి, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌జిటి టీచర్లకు ఓటు హక్కు కల్పించండి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** తెలంగాణలో రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్కూల్ అసిస్టెంట్ టీచర్లతో పాటు సెకండరీ గ్రేడ్ టీచర్లకు కూడా ఓటు హక్కు కల్పించాల్సిని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం లేఖ రాశారు. దాదాపుగా 70శాతం ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి బోధన చేసేవారు ఉన్నారు, మరీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అయితే 80 శాతం టీచర్లు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులే ఉన్నారు అని తెలిపారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు మూలం సాధారణ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవకాశం ఉన్నట్లే అని చెప్పారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రతి టీచర్‌కు ఓటు హక్కు అవకాశం కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ ఆర్టికల్ 171 ప్రకారం ఏర్పడినటువంటి శాసన మండలిలో తమ సమస్యలు పరిష్కరించుటకు ప్రతి ఉపాధ్యాయుడికి ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇందుకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఈ విషయమై దృష్టి సాధించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రునికి ఉన్నట్టే ఉపాధ్యాయ ఎన్నికల్లో కూడా ప్రతి ఉపాధ్యాయునికి ఓటు హక్కు ఉండాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి తమ వర్గాల సంబంధించినటువంటి అనేక సమస్యలను పరిష్కరించే దిశగా అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నెలాఖరు నుండి రైతు భరోసా

### ప్రభుత్వ నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ నెలాఖరు నుండి తెలంగాణలోని రైతులకు రైతు భరోసాను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఎకరం చొప్పున భరోసా నిధులను రైతుల ఖతాలకు జమ చేయనుంది. ఈ విధంగా విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని విడతల వారీగా నిధులు విడుదల చేస్తూ డిసెంబరు చివరి నాటికి పూర్తి చేయాలని భావిస్తోంది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని అర్హులైన రైతులకు మాత్రమే అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాస్తవ సాగు భూములు, బీడు, బంజరు, ప్రభుత్వ భూములను లెక్కలు తేల్చే పని దాదాపు ఒక కొలిక్కి రావడంతో మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో రియల్‌ఎస్టేట్ వెంచర్లు, కొండలు, బంజరు భూములు, రోడ్లు, జాతీయ రహదారులు, చెరువులకు కూడా ప్రయోజనం కల్పించిందని నిర్ధారణకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు వాటన్నింటిని పక్కనపెట్టింది.

కౌలు రైతులకు లేదా, సంబంధిత భూమి యజమాని ఎవరికో ఒక్కరికే రైతు బంధును వర్తింప చేయనుంది. ఎవరికి ఇవ్వాలనేది వారిద్దరూ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఆదాయపు పన్ను చెల్లించే వారికి రైతు బంధును నిలిపివేయనుంది.

## నేనే హోంమంత్రినైతే కఠినచర్యలు తప్పవు

### అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత కఠిన చర్యలు తీసుకోవాలి: ఎపి డి.సిఎం పవన్ సంచలన వ్యాఖ్యలు



సోమవారం గొల్లప్రోలు బహిరంగ సభలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** నేనే.. హోంమంత్రి బాధ్యతలు చేపడితే క్రిమినల్స్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించి వారికి సింహ స్వప్నం అయ్యేవాడినని రాష్ట్రంలో జరుగు తున్న అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యా చార ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు, ప్రజా ప్రతినిధులు నిందితుల కులాన్ని పరిగణలోకి తీసుకుని ఉదాసీనంగా వ్యవహరిసు_న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు కుల, మతం ఉండదని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు.

# పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు

### గల్ఫ్‌లో అమెరికా బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌ల బాంబర్ల ప్రవేశం

### ఇజ్రాయెల్‌పై ఇరాన్ మళ్లీ దాడిచేస్తే ఎదురుదాడులకు ముందుగానే రాక.. రహస్య స్థావరంలో విడిది

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు ముదురుతున్నాయి. ఏడాది క్రితం హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయిల్‌పై దాడులకు దిగి ఆ దేశ పౌరులు, సైనికులను చంపి, పెద్ద సంఖ్యలో ప్రజలు, సైనికులను బందీలుగా పట్టుకెళ్లడం, దీనికి ప్రతిగా ఇజ్రాయిల్ సైన్యం హమాస్ స్థావరాలున్న గాజాపై దా డులకు దిగిన తరువాత వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు యుద్ధా ప్రభావం ఇతర దేశాలకూ విస్తరించింది. ఇజ్రాయిల్ మొదట పాలస్తీనాలోని గాజాపై దాడు లకు దిగగా ఆ తరువాత లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలు, అనంతరం సిరియా, యెమెన్‌లోని హౌతి స్థావరాలపైనా దాడులకు దిగింది. ఇదే సమయంలో ఇరాన్ లో అతిథిగా ఒక కార్యక్రమానికి వచ్చిన హమాస్ నేత ఇస్మాయిల్ హానియాను, మరో నేతను ఇజ్రాయిల్ బాంబు దాడులతో హతమార్చింది. దీంతో ఇరాన్ ఆగ్రహం చెంది ఇజ్రాయిల్‌పై క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడులతో ఇజ్రాయిల్‌కు కొంత నష్టం వాటిల్లింది. దీని తరువాత ఇజ్రాయిల్ ఇరాన్‌లోని సైనిక స్థావరాలతో పా టు అణ్వాయుధాల తయారీ కేంద్రాలను లక్ష్యం చేసుకుని వైమానిక దాడులకు దిగి భారీ విధ్వంసాన్ని సృష్టించింది. అయితే తమపై ఇజ్రాయిల్ జరిపిన దాడులకు ప్రతీ కారం తీర్చుకుంటామని, ఈ విషయంలో అమెరికా కూడా భారీగా మూల్యం చెల్లించాల్సి వుంటుందని ఇరాన్ స్పష్టం చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం రెండో ద శకు చేరి మరింత ముదిరిందని చెప్పాలి. ఇరాన్ నిజంగానే ఇజ్రాయిల్‌పై దాడులకు దిగి భారీగా నష్టం కలిగించాలని చూస్తే దానిని ముందుగానే నిలువరించేందుకు అ మెరికా తన వద్ద వున్న అత్యాధునిక బాంబర్లను గల్ఫ్‌లోని తన స్థావరాలకు తరలించింది. ఈ బాంబర్లు అమెరికా ఆయుధ సంపత్తిలో అత్యంత కీలకమైనవిగా రక్షణ ర ంగ నిపుణు చెబుతున్నారు. బి 52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లుగా పిలిచే ఈ జెట్ బాంబర్లు ఇరాన్ హెచ్చరించిన 24 గం టలలోపే గల్ఫ్‌లోని రహస్య స్థావరంలో దిగాయి. మి నాటో ఎయిర్ బేస్‌లోని ఐదవ బాంబ్ వింగ్‌కు చెందిన బి 52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు ప్రత్యర్థిపై దాడులు చేయడంలో నూటికి నూరు శాతం విజయవంతమైనట్లు రికార్డు క లిగి వున్నాయి. ఇవి గల్ఫ్‌లోని సెంట్రల్ కమాండ్ ఎయిర్ బేస్‌కు చేరుకున్నట్లు చెబుతున్నా ఇజ్రాయిల్‌లోని రహస్య స్థావరంలో విడిది చేసినట్లు తెలుస్తోంది. బి 52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లతో పాటు ఫైటర్ జెట్లు ట్యాంకర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిస్సైళ్లు కూడా అమెరికా ఇజ్రాయిల్‌కు రక్షణగా గల్ఫ్‌కు తరలి వెళ్లాయి. వీటి తరలింపు గు రించి అమెరికా రక్షణ స్థావరం పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ మాట్లాడుతూ ఇరాన్ సహా దానికి మద్దతుగా వున్న సంస్థలు ఇజ్రాయిల్ లేదా అమెరికా సైన్యం లేదా తమకు మద్దతుగా వున్న దేశాలపై దాడులకు దిగితే తిప్పి కొడతామని హెచ్చరించారు. ఈ విషయంలో మరోమాటకు తావులేదని ఆయన పేర్కొన్నారు. తమ వారిని కాపాడుకునేందుకు అమెరికా అన్ని చర్యలు తీసుకుంటుందని, పరిణామాలు తీవ్రంగానూ, భయంగానూ వుంటాయని ఆయన హెచ్చరించారు. అయితే అమెరికా తన దేశానికి చెందిన అత్యాధునిక బాంబర్లను గల్ఫ్‌లోని స్థావరాలకు తరలించడంపై ఇరాన్ సుప్రీం ఖుమేని సలహాదారు ఖర్రాజ్ మాట్లాడుతూ దీనిని తాము తీవ్రంగా పరిగణిస్తామని ఇజ్రాయిల్ సహా అమెరికాకు తగిన విధంగా బుద్ధి చెబుతామని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మీద ఇజ్రాయిల్‌కు రక్షణగా అమెరికా బాంబ ర్ల ప్రవేశించిన తరువాత పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు వేగంగా మారిపోయాయి. అమెరికా బాంబర్ల రాక తరువాత ఇరాన్ వెనక్కు తగ్గుతుందా...? లేదా ఇజ్రా యిల్‌పై మళ్లీ దాడులకు దిగుతుందా...? తద్వారా దీని పరిణామాలు ఎలా వుంటాయనేది చూడాల్సి వుంది.




మీసేవా కేంద్రాలకు చెందిన నిర్వాహకుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చిత్రంలో కమిషనర్ రవికిరణ్, తెలంగాణ మీసేవా ఫెడరేషన్ అధ్యక్షుడు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మోహిద్, సలహాదారు కర్రా శేఖర్‌రెడ్డి

## మీసేవా కేంద్రాల కమీషన్ పెంపు

### త్వరలోనే మీసేవా వెల్ఫేర్ బోర్డులు సైతం ఏర్పాటు

### ప్రకటించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మీసేవా కేంద్రాల నిర్వాహకులకు కమీషన్ పెంచబోతున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రకటించారు. సోమవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ మీసేవా ఫెడరేషన్ పద్నాల్గవ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్‌బాబు హాజరై మీసేవా కేంద్రాల్లో నూతనంగా కొన్ని అదనపు సర్వీసులను ప్రారంభించి ప్రసంగించారు. కమిషన్‌ను పెంచడంతో పాటు త్వరలోనే మీసేవా వెల్ఫేర్ బోర్డులను కూడా ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే ఈ కేంద్రాల్లో ఐదువందలకుపైగా సర్వీసులను పౌరులకు అందిస్తున్నారన్నారు.ఈ కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలను అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108 మీసేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, వీటితో పాటు ఫ్రాంఛైజ్ కేంద్రాలు ఐదువేలకుపైగా ఉన్నాయన్నారు. మీసేవా కేంద్రాల నిర్వాహకులకు ఆరోగ్యభద్రత కల్పించాలనే సంకల్పంతో చర్యలు తీసుకుంటామని, ఈ కేంద్రాల నిర్వాహకులకు లాభాలు చేకూర్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని, త్వరలోనే ఇందుకు సంబంధించి సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. మరీ ముఖ్యంగా కేంద్రాలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా అంశంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్, మీసేవా కమిషనర్(ఈఎస్‌డి) రవికిరణ్, తెలంగాణ మీసేవా ఫెడరేషన్ అధ్యక్షుడు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మోహిద్, సలహాదారు కర్రా శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ళ బాలరాజ్, కామిశెట్టి శ్రీనివాసరావు, మెరుగు పవన్‌కుమార్, కొత్తపల్లి సత్యనారాయణ, కోశాధికారి కె.శ్రీనివాస్‌మూర్తి, సంయుక్త కార్యదర్శి మహ్మద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లు ఆందోళన వద్దు.. బకాయిలు చెల్లిస్తాం

### మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మాజీ సర్పంచ్‌లు ఆందోళన చెందవద్దని, బకాయిలను త్వరలోనే చెల్లించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయంలో మాట్లాడారు. మాజీ సర్పంచ్‌లనును బీఆర్‌ఎస్ రెచ్చగొడుతుందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లకు బిల్లులు ఇవ్వక వాళ్లతో బలవంతంగా పనులు చేయించిందని, సంవత్సరాల తరబడి బిల్లులు చెల్లించకుండా వారి ఆత్మహత్యలకు కారణమైందన్నారు. అలాంటి బిఆర్‌ఎస్ ఇప్పుడు సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించాలని ఆందోళన చేయడం చంపినోడే తద్దినం పెట్టినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు ఇప్పుడు మాజీ సర్పంచ్‌ల మీద ఏదో ప్రేమ ఉన్నట్టుగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. ఆర్థికశాఖ మంత్రిగా హరీష్ రావు ఉన్నప్పుడే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్న విషయంలో మాజీ సర్పంచ్లకు తెలుసునన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిల్లులు చెల్లించకుండా వారి ఆత్మహత్యలకు కారణమైంది మీరే అంటూ మంత్రి మండిపడ్డారు. ఆర్థికశాఖను అధికారాన్ని చేతిలో పెట్టుకొని సర్పంచ్‌లకు ఆత్మహత్యలకు కారణమైందే హరీష్ రావు అన్నారు. అధికారం పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని అన్నారు. అడ్డదారిలో అధికారంలోకి రావడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. మీకు నీతి, నిజాయితీ ఉంటే, సర్పంచ్‌ల మీద ప్రేమ ఉంటే బిల్లులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు.

మీరు పెండింగ్‌లో ఉంచిన గ్రామీణ ఉపాధి హామీ బిల్లులతోపాటు ఇతర బిల్లులను చెల్లించుకుంటూ వస్తున్నామని మంత్రి తెలిపారు. మీ హయాంలో పెండింగ్‌లో పెట్టిన రూ.580 కోట్ల రూపాయలకుపైగా బిల్లులను ఇప్పటికే చెల్లించామన్నారు. సర్పంచులతో మీరు బలవంతంగా పనులు చేయించి వందల కోట్లు పెండింగ్ పెట్టడంతో వారు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఎలాంటి ఆర్డర్స్ లేకుండా ఇష్టానుసారంగా పనులు చేయించారని అన్నారు. సంవత్సరాల తరబడి బిల్లులు చెల్లించకుండా వాళ్ళ ఆత్మహత్యలకు కారణం బిఆర్‌ఎస్ నాయకులు కారణమయ్యారు.

ఇప్పుడు డ్రామాలు చేస్తున్నారని అన్నారు. సర్పంచ్‌ల మీద మాజీ మంత్రి హరీష్ రావు ప్రేమ వలకబోస్తున్నారని, ఆర్థిక శాఖ మంత్రిగా మీ చేతిలో అధికారం పెట్టుకొని సర్పంచ్‌ల బిల్లులు మీరు ఎందుకు చెల్లించలేదన్నారు. ఏమన్నా సమస్యలు ఉంటే అక్కడికి వెళ్లడం డ్రామాలు చేయడం, ఆత్మహత్యలకు పురి కొల్పడం హరీష్ రావుకి అలవాటు అన్నారు. నాడు సర్పంచుల ఆత్మహత్యలకు కారణమై...నేడు తిరిగి వాళ్ళను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాజీ సర్పంచ్‌ల ప్రయోజనాల కోసం హరీష్ రావు పనిచేయట్లేదని, కేవలం స్వార్థ రాజకీయాల కోసమే హరీష్ రావు, బిఆర్‌ఎస్ మాజీ సర్పంచులను వాడుకుంటుందన్నారు. మాజీ సర్పంచ్‌లు ఒకసారి ఆలోచించాలని కోరారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు ఇంకా రాలేదు.. దారి మళ్లించే ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు లేరు.. కుల గణన జరుగుతోందన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదన్నారు. టిఆర్‌ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉంచిన ఉపాధి హామీ పనుల బిల్లులను చెల్లించామన్నారు. కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అహంకారం కారణంగానే బిల్లులు పెండింగ్‌లో పడ్డాయన్నారు. బిల్లుల చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జరిగిన పనులపై విచారణ జరిపి బిల్లులు చెల్లిస్తామన్నారు. టిఆర్‌ఎస్ నాయకుల ట్రాప్‌లో పడొద్దన్నారు. తోటి సర్పంచుల చావులకు కారణమైన అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావును మాజీ సర్పంచులు నిలదీయాలన్నారు. మీ బిల్లులను ఆపిన టిఆర్‌ఎస్ మాజీ మంత్రులకు మీరు వంత పాడటం తగదన్నారు. గతంలో బిల్లులు అడిగిన సర్పంచ్లను ఉక్కు పాదంతో అణచివేశారు, కానీ ఇప్పుడు మేము సర్పంచ్‌ల బిల్లులను చెల్లిస్తూ వస్తున్నాం అన్నారు.

మాజీ సర్పంచ్ల బాధ ఆవేదన మాకు తెలుసు, అందుకే ఏండ్లుగా పెండింగ్‌లో పెట్టిన బిల్లులను క్లియర్ చేస్తూ వస్తున్నామని, టిఆర్‌ఎస్ రాజకీయ కుట్రల్లో మాజీ సర్పంచులు బలి కావద్దు అన్నారు. మాజీ సర్పంచ్లు ఆందోళన వద్దు.. అన్ని బిల్లులను క్లియర్ చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

